క్లుప్తంగా

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి


రైల్వే సౌత్ సెంట్రల్ జీఎంకు వినతిపత్రం ఇస్తున్న వివేక్, రఘునాథ్

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని హమాలివాడ రైల్వే గేటు వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని మంగళవారం రైలు నిలయంలోని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచిర్యాల టూటౌన్‌గా పిలిచే హమాలివాడ ప్రాంతంలోని ప్రజల సౌకర్యార్థం హమాలివాడ రైల్వే గేటు వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు.

జర్నలిస్టులకు దళితబంధు పథకం అమలు చేయాలి

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలో వివిధ పత్రికలు, టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు దళితబంధు, ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని మంగళవారం జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి ఎటువంటి ఆర్థిక స్థోమత లేక ఉపాధి అవకాశాలు లేక ప్రతికల్లో, ఛానళ్లలో పనిచేస్తూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధును జర్నలిస్టులకు కూడా వర్తింపజేసి ప్రత్యేకంగా అమలు చేయాలన్నారు. అద్దె భవనాల్లో ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారని డబుల్ బెడ్‌రూం, లేదా ఇంటి స్థలాలు అందించాన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఒరగంటి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీధర్, కోశాధికారి కొండ శ్రీనివాస్, ఉప్పలేటి రవి, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ చెరువు పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ఆర్డీవో వేణు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని పోచమ్మ చెరువును మంగళవారం ఆర్డీవో వేణు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య పరిశీలించారు. పట్టణ అభివృద్ధి పనులు, సుందరీకరణలో భాగంగా హమాలివాడలోని పోచమ్మ చెరువులో పూడికతీయడం, చెరువు చుట్టూ రోడ్ల మరమ్మతు, వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల బృందంతో కలిసి పరిశీలించి, కాలనీవారితో చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్, వార్డు కౌన్సిలర్లు నల్ల శంకర్, పోరెడ్డి రాజు, శ్రీరాముల సుజాత, సుదమల్ల హరికృష్ణ, మున్సిపల్ ఇంజినీర్ మధుకర్, ఏఈలు దుర్గం మధు, రాజేందర్, టీపీవో సత్యనారాయణ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

16న మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్షలు

మందమర్రిరూరల్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఆరు నుంచి పదో తరగతిలో అడ్మిషన్ కోసం ఈ నెల 16(ఆదివారం)న ప్రవేశపరీక్షలు నిర్వహించనున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతికి ఉదయం పది గంటల నుంచి 12గంటల వరకు, 7 నుంచి పదో తరగతుల్లో ప్రవేశాల కోసం మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్స్ telanganams.cgg.govt.in వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

మజీద్ కమిటీ షెటర్‌కు తాళం


షట్టర్‌కు తాళం వేస్తున్న మున్సిపల్ రెవెన్యూ అధికారులు

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీ పరిధిలో పన్ను చెల్లించని వారిపై మున్సిపల్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మూడేళ్లుగా పన్ను చెల్లించని రైల్వేస్టేషన్ సమీపంలోని మజీద్ కమిటీకి చెందిన షెట్టర్‌కు మంగళవారం మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ మజార్, సిబ్బంది తాళం వేశారు. రూ.2.26లక్షల పన్ను చెల్లించాల్సి ఉందని, పన్ను చెల్లింపులో అలసత్వం వహించడంతోనే తాళం వేసినట్లు అధికారులు తెలిపారు.

జ్యోతిబా పూలేకు నివాళి


మందమర్రిలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


కన్నెపల్లిలో నినాదాలు చేస్తున్న నాయకులు


బెల్లంపల్లిలో జ్యోతిబా పూలే చిత్రపటానికి వినతిపత్రం ఇస్తున్న వీవోఏలు


మంచిర్యాలటౌన్: విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో...


జన్నారం: పూలమాలలు వేస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: నివాళులర్పిస్తున్న తెలంగాణ బీసీ జాగృతి నాయకులు, ప్రజాసంఘాల నాయకులు


సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశంలో సామాజిక అంతరాలు తొలగిపోవాలని, అంటరానితనం రూపుమాపేందుకు ఉద్యమించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. పలుచోట్ల వీవోఏల సమస్యలు పరిష్కరించాలని పూలే చిత్రపటానికి వినతిపత్రాలు ఇచ్చి నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనని బ్లడ్ బ్యాంక్‌లో బీసీ ఐక్యవేదిక నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బహుజనులంతా పూలేను గుర్తుంచుకోవాలని, ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


దండేపల్లి: బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో..



లక్సెట్టిపేట: చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


భీమారంలో...


నస్పూర్: నివాళులర్పిస్తున్న నాయకులు


కాసిపేటలో...


తాండూర్‌లో...


మంచిర్యాలఅర్బన్: నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

సీపీఐ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు


విందు స్వీకరిస్తున్న ముస్లింలు

బెల్లంపల్లి: భారత కమ్యూనిస్టుపార్టీ (సీపీఐ)ఆధ్వర్యంలో మంగళవారం ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. స్థానిక జమా మసీదులో రంజాన్‌ను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందు చేశారు. సీపీఐ నాయకులు ముస్లింలను ఆలింగనం చేసుకుని ఆత్మీయతను పంచుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, రాష్ట్ర సమితి సభ్యుడు చిప్ప నర్సయ్య, జిల్లా నాయకులు దాగం మల్లేష్, నాయకులు బియ్యాల ఉపేందర్, జీసీ మాణిక్యం, బొంతల లక్ష్మీనారాయణ, పోతుల లింగయ్య, సింగారావు భరత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా వాసవీమాత పారాయణం


పారాయణం చేస్తున్న మహిళలు

జన్నారం: మండలంలో వాసవిమాత పారాయణం కొనసాగుతోంది. వాసవిమాత సేవాదల్ భక్తులు తలపెట్టిన 'ఇంటింటా వాసవీమాత పారాయణం' ఈ నెల 30వరకు కొనసాగనున్నట్లు కొత్త వేణుగోపాల్, నిర్మల తెలిపారు. ఆర్యవైశ్య మహిళలు ఉదయం, సాయంత్రం అమ్మవారి పారాయణం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవీమాత జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

పేపర్ లీకేజీలపై విచారణ జరిపించాలి

- వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు సతీష్‌కుమార్

నస్పూర్: టీఎస్‌పీఎస్సీ, పదో తరగతి పరీక్షల పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు కాశి సతీష్ డిమాండ్ చేశారు. నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో మంగళవారం ఆయన మహాత్మ జ్యోతిరావుపూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం టీ సేవ్ (తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వేకెన్సీస్ అండ్ ఎంప్లాయ్‌మెంట్) లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణాలో ఖాళీగా ఉన్న 1.91లక్షల ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష, విపక్ష పార్టీలతో కలిసి ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ శర్మిల ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమానికి జిల్లాలోని నిరుద్యోగ యువత, మేదావులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బోడ జితేందర్, ఆడెపు మహేశ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కల్పన జాగేటి, ప్రధాన కార్యదర్శి రేకేందర్ ప్రియదర్శిని, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముల్కల రాజేంద్రప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు పెద్దూరి శ్రీనివాస్, నాయకులు నీలం సంతోష్, దాగం సుధ, శ్రీలత, గేడె సాయి, మనోజ్‌కుమార్, బోడ తేజ, సల్మా, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.


లోగో ఆవిష్కరిస్తున్న కాశీ సతీష్, నాయకులు


లోగో ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

టీ–సేవ్ ఫోరం లోగో ఆవిష్కరణ

మందమర్రిరూరల్: తెలంగాణలో నిరుద్యోగుల పక్షాన పోరాడేందుకు వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో టీ–సేవ్ (తెలంగాణ స్టూడెంట్స్ ఆక్షన్ ఫర్ వెకెన్సీస్ అండ్ ఎంప్లాయ్‌మెంట్) ఫోరం ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్‌టీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అజీమొద్దీన్ పేర్కొన్నారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫోరం లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు ప్రభుదేవ్, సాయి కిషోర్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, శివకుమార్ ఉన్నారు.

'బెల్లంపల్లి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి'

మంచిర్యాలఅగ్రికల్చర్: ఆరిజిన్ డెయిరీ నిర్వాహకులు శేజల్‌తో పాటు మహిళలను వేధించిన, అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై అత్యాచారం కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ బెల్లంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి కొయ్యల ఏమాజీ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చిన్నయ్యపై బాధిత మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు. ప్రస్తుతం ఆరిజిన్ డైరీ నిర్వాహకురాలు శేజల్ అనే యువతిని వేధించినట్లు పలు సామాజిక మాధ్యమాల్లో తనకు జరిగిన అన్యాయాన్ని వీడియోల ద్వారా మొరపెట్టుకుందన్నారు. అయినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. దీనిపై మహిళా కమిషన్ ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలని, సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఎమ్మెల్యేను వెంటనే అరెస్టు చేయాలని, పార్టీ నుంచి, పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో బీజేపీ అధికార ప్రతినిధి తులా మధుసూదన్‌రావు, సీనియర్ నాయకులు మున్నా రాజా సిసోడియా, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

పాతమంచిర్యాల: సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను కలిసి హమాలీల సమస్యలపై వినతిపత్రం అందించారు. వేతనాలు సకాలంలో రావడంలేదని, పీఎఫ్ క్లెయిమ్ చేయడం లేదని, సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. లేకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు సత్యనారాయణ, చంద్రయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతి

పాతమంచిర్యాల: ఉపాధీహామీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జిల్లాలోని ఉపాధిహామీ ఉద్యోగులు మంగళవారం జిల్లా కేంద్రంలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్‌నేతను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సెర్ప్ ఉద్యోగులకు పేస్కేల్ ప్రకటించిన విధంగా తమకు కూడా పే స్కేల్ ప్రకటించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.


ఎంపీ వెంకటేష్‌నేతకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

ఎంపీ దృష్టికి ఎన్‌హెచ్ బాధితుల సమస్యలు

లక్సెట్టిపేట/మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఎన్‌హెచ్ 63 బాధితుల సమస్యలపై స్పందించి న్యాయమైన పరిష్కారం చూపాలని కోరుతూ మంగళవారం ఎంపీ వెంకటేశ్‌నేతకు హాజీపూర్, లక్సెట్టిపేటకు చెందిన బాధితులు వినతిపత్రం సమర్పించారు. ఈ నాలుగు వరుసల రోడ్డుతో ఇళ్లు, భూములు కోల్పోతున్నామని ఇందుకు జరిపే భూ సేకరణ న్యాయంగా జరిగేలా చూడాలని కోరారు. రోడ్డుకు ఇరువైపులా భూ సేకరణ జరపాలని, పరిహారంపై స్పష్టత ఇచ్చేలా చూడాలని, మార్కెట్ రేటుకు మూడింతల పరిహారం ఇవ్వాలని, అసైన్డ్, ప్రైవేట్ పట్టాలకు సమానంగా పరిహారం ఇచ్చి, రహదారిని ఆనుకుని పునరావాసం కల్పించేలా చూడాలని కోరారు.


తాండూర్: విజయ సంకేతం చూపుతున్న విద్యార్థులు


నెన్నెలలో పరీక్ష రాసి బయటకు వస్తూ..

ముగిసిన 'పది' పరీక్షలు

నెన్నెల/తాండూర్/దండేపల్లి: పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. చివరిరోజు పరీక్ష రాసిన అనంతరం విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. హాస్టల్ విద్యార్థులు తమ వస్తుసామగ్రిని సర్దుకొని ఆనందోత్సాహాల మధ్య స్వగృహాలకు వెళ్లారు.


దండేపల్లి: విద్యార్థుల సందడి





గొర్రెల అభివృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మంచిర్యాలరూరల్(హాజీపూర్): గొర్రెల అభివృద్ధి పథకాన్ని గొర్రె, మేకల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేశ్ సూచించారు. మంగళవారం హాజీపూర్ మండలం దొనబండ పంచాయతీలో ప్రాథమిక గొర్రెల సహకార సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ లబ్ధి పొందాలనుకునే వారంతా తమ వాటా చెల్లించాలని, పశువైద్యాధికారులకు అన్ని పత్రాలు సమర్పించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించుకోవాలని సూచించారు. హాజీపూర్ మండల పశువైద్యాధికారులు ఈ.సరిత, డి.శాంతిరేఖ, ప్రాథమిక సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలన

బెల్లంపల్లి: బెల్లంపల్లి కాంటా చౌరస్తా పక్కన నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధిత అధికారులు రోజువారీగా పనులను పర్యవేక్షించి, పూర్తి చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, స్థానిక కౌన్సిలర్ సురేష్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సందీప్, టీఓ ఆశ్రిత్, బీఆర్ఎస్ శ్రేణులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

భగత్‌సింగ్ విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతివ్వాలి

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని 4వ వార్డుకు చెందిన కాలనీ వాసులు దిక్సూచి భగత్‌సింగ్ నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్‌కు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతివ్వాలని కోరుతూ మంగళవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో దుర్గం స్వామి, పడాల రామన్న, రుద్దుల నారాయణ, తోట మల్లయ్య, పట్టి కృష్ణ, పూదరి తిరుపతి, మల్లేంపల్లి పురుషోత్తం, రుగ్గుల నారాయణ, రవీందర్ రెడ్డి, సింగతి సత్తయ్య, ముత్తె రాజలింగు, దుర్గం వెంకటస్వామి, తంగలపల్లి వెంకటేశ్, కడారి శివదర్శనం పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు